55

విషయము నెం. : 159

ఆ ఉజయుడు లేయుంపుడవ

ప్రణాళికా రి.క.నెం.2303/91-జి5,

విషయము :- విజయనగరం - ఖాళీ స్థలంలను గురించుట - లేఔట్లను రెగ్యులర్మైజ్ చేయుట - రెగ్యులర్మైజ్ చేసిన లేఔట్లలో ఖాళీ స్థలంలను రిజర్వు చేయుట - ఎల్.పి.నెం.68/88, సర్వే నెం.107/1 మరియు 111/1పి, విజయనగరం బిట్-1లో - గూర్చి.

::-::

ఎజెండా నోట్సు :

విజయనగరంలో తే/01-04-1986దీ ముందు పంచాయితీ వారిచే ఆమోదించబడిన ఈ క్రింది నుద్దేశించిన అనాథరైజ్డు లేఔట్లను యిదివరలో నగరాభివృద్ధి సంస్థచే రెగ్యులర్మైజు చేయబడినవి.

| | | |
|---|---|---|
| 1. కిష్టారాజ పురం | | |
| 2. శ్రీరామ్ నగర్ | | |
| 3. నటరాజ్ కోలనీ | | |
| 4. శ్రీ వెంకటేశ్వర కోలనీ | | ఎల్.పి.నెం.59/87లో ఆమోదించబడినది. |
| 5. శ్రీరాం నగర్ కోలనీ | | |
| 6. పద్మావతి నగర్ | | |
| 7. షిరిడినగర్ | | |
| 8. ప్రదీప్‌నగర్. | | ఎల్.పి.నెం.68/88లో ఆమోదించబడినది. |

పై నుద్దేశించిన అనాథరైజ్డు లేఔట్లను రెగ్యులర్మైజ్ చేయుటుండగా 10 శాతం భూమిని ఖాళీ స్థలంలకు కేటాయించబడినది. రెగ్యులర్మైజ్ చేసిన లేఔట్లలో ఖాళీ స్థలంలను గురించుట వలన కొన్ని ప్లాట్లకు నష్టం వాటిల్లినది. నగరాభివృద్ధి సంస్థ వారు రెగ్యులర్మైజ్ చేయకముందే చాలా మంది ప్లాట్లు రెగ్యులర్మైజ్ చేయబడినవనే కారణంను వెలిబుచ్చుచూ చాలా మంది ఈ కార్యాలయమునకు దరఖాస్తు చేసి యున్నారు. ప్లాటు ఓనర్లు చాలా పార్లు తమ బిల్డింగు అప్లికేషన్లు ఆమోదించమని నగరాభివృద్ధి సంస్థను/విజయనగరం మునిసిపాలిటీ వారిని కోరినప్పటికీ, వారు ఈ ప్లాట్లను యిప్పుడు ఖాళీ స్థలంలకు కేటాయించబడినవని తిప్పి వేయడమైనది.

పై నుద్దేశించిన ప్లాటు ఓనర్లకు నష్టం వాటిల్లకుండా యుండుటకు గాను, నగరాభివృద్ధి సంస్థ వారు, విజయనగరం మునిసిపాలిటీ వారిని యిదివరలో రెగ్యులర్మైజ్ చేసిన లేఔట్లకు దగ్గరలోనున్న భూములకు దపదపాలుగా కాకుండా అన్నియును ఒకేసారి గుర్తించి పంపవలసినదిగా కోరడమైనది. రెగ్యులర్మైజ్ చేసిన అన్ని లేఔట్లకూ దగ్గరలో తగు భూమిని ఖాళీ స్థలంలకు కేటాయించి మిగిలిన ప్లాటు ఓనర్లు వద్ద నుంచి పాత పాపులేషన్ డవలప్‌మెంటు ఛార్జీలు వసూలు చేయమని కోరి యున్నారు.

యింకా వుంది...2/-

:: 2 ::

రెగ్యులరైజ్ చేసిన లేఅవుట్లను దగ్గరగా వున్న ఖాళీ/ స్థలంను భూ అభివృద్ధి పని డెవలప్‌మెంటు చేయుటకు తన అసహాయతను మునిసిపల్ కమీషనరు గారు తెలియపరిచి యున్నారు.

దిగువ ప్లానులను ఆమోదించినపుడు ఖాళీ స్థలంనకు ప్రొపోర్షనేట్ డెవలప్‌మెంటు ఛార్జీలను విధించుటకు విజయనగరం మునిసిపల్ కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.379, తే/22-02 తే/22-02-1992దిలో తీర్మానించిరి.

పై సూచించిన కారణంల దృష్ట్యా లేఅవుట్లు, రెగ్యులరైజ్ చేయక పూర్వం ముందు రిజిష్టరు కాబడిన వాటిని, ఖాళీ స్థలంలకు కేటాయించబడిన వాటిలో కూడా దిగువ అప్లికేషనులను ఆమోదించవచ్చునదిగాను, మరియు వారి వద్ద నుండి ప్రొపోర్షనేట్ డెవలప్‌మెంటు కాస్టు మరియు న్యాయబద్ధమైన ఛార్జీలు తగు ప్లాటు ఓనర్ల వద్ద నుండి వసూలు చేయవచ్చునదిగాను, కమీషనరు, విజయనగరం మునిసిపాలిటీ వారికి తెలియజేయవచ్చునదిగా కౌన్సిల్ నిర్ణయించడమైనది. ప్లాటు ఓనర్ల వద్ద నుండి వసూలు చేసిన మొత్తంను మరిపి పనులకు కాకుండా వాటనారాయణ మెట్టు వంటి పార్కుల అభివృద్ధికి మునిసిపాలిటీ వారు ఉపయోగించవలయును.

ఆమోదము కొరకు ఈ విషయమును నగరాభివృద్ధి సంస్థ ముందుంచడమైనది.

159. ఆమోదించడమైనది.